కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 23 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఎం.ఎల్.సి ప్రొ. కోదండరాం పర్యటనను విజయవంతం చేయండి

- టీజేఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్ ఛార్జ్ గోపగాని శంకరరావు



4

# ఆదివాసి గిరిజన మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- నందుల చెలక ఇసుక ర్యాంపును పరిశీలించిన ఐటీడీఏ పీవో బి రాహుల్



**కెరటం న్యూస్ అక్టోబర్ 22 దుమ్ముగూడెం:** ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులను నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ కుటుంబాలను పోషించుకోవడమే కాక గ్రామంలోని ప్రతి కుటుంబం ఉపాధి అవకాశం పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం మిగతా 2లో..

## గంగుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తమ సమీప బంధువు,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి నర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ రవిచంద్ర మంగళవారం రాత్రి కరీంనగర్ లోని గంగుల నివాసానికి వెళ్లి నర్సమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. నర్సమ్మ కుమారులు గంగుల సుధాకర్, గంగుల వెంకన్న, వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు ఓదార్చారు, పరామర్శించారు,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, ఎంపీ రవిచంద్ర కుమారుడు నిఖిల్ చంద్ర కోడలు అనీల,సమీప బంధువులు ఆకుల రాజయ్య,బర్మా చక్రపాణి తదితరులు నర్సమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## గుబ్బల మంగి వాగులో అక్రమ కలప

- పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

2



## అసిస్టెంట్ కమిషనర్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ నేతలు



**ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ లో కొత్తగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా ఐఎన్ టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి వై పాషా గారు మరియు నగర ఐఎన్ టీయూసీ అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు గారు కార్పొరేషన్ లో పనిచేస్తున్న జవాన్లు గార్డెన్ వర్కర్స్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అనారోగ్యం ఉన్న మరియమ్మకు ఆర్థిక సహకారం అందించండి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మడుపల్లి హరిజనవాడకు చెందిన యేసుపోగు వెంకటరత్నం భార్య మరియమ్మ కు ప్లేట్ రేట్లు 22 వేలకు పడిపోయి మూడు శాతం బ్లడ్ మాత్రమే ఉంది. ఓవర్ బ్లీడింగ్ వివిధ సమస్యలతో బాధపడుతున్నది. నెలకు రెండు బ్లడ్ ప్యాకెట్స్ అవసరం. నెలకు 25 వేల నుండి 30 వేల వరకు మందుల ఖర్చు అవసరం ఉంటుంది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. ఎంపీపీఎస్ మడిపల్లి హెచ్ డబ్ల్యు స్వచ్ఛంద వాలంటీర్ వెలగం అశోక్ ద్వారా విషయం తెలుసుకున్న స్కూల్ హెచ్ఎం లింగంపల్లి అప్పారావు, ఉపాధ్యాయులు కె.వి.కె రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ కనకపుడి నరేంద్ర కుమారి మరియమ్మ కు ఉడతా భక్తిగా 4000 రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తనకు చేతనేనంత సహకారం అందించటమే ఒక మంచి గుణం అన్నారు. వీరికి సహాయం చేయదలచుకున్న దాతలు 9848533064 ఫోన్ పే ద్వారా సహకారం అందించగలరని ప్రార్థన .

## సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి : డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాలు మేరకు పీహెచ్ సీ దెందుకూరు పరిధి లో వివిధ గ్రామ ల్లో పని చేసే పారా మెడికల్ సిబ్బంది ఆశ కార్యకర్తలు కు ఇంటింట ఆరోగ్య సర్వే రికార్డులు (ఫీల్డ్ సర్వే రికార్డు లు ) మంగళవారం పీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సూపర్వైజర్ బృందం చే డాక్టర్ పృథ్వి చేతులు మీద గా అందించినారు. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు తమకు కేటాయించిన జనాభా పరిధి లో సంపూర్ణ ఆరోగ్య సేవాలు రికార్డు లు తప్పకుండా నమోదు చేయాలి అని వివరించినారు. ఈ కార్యక్రమం లో సనప గోవింద్ సుబ్బలక్ష్మి హెల్త్ విజిటర్ బి సరోజినీ దేవి లంకా కొండ య్య ఆశ నోడల్ పర్సన్ విజయా కుమారి ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

(మొదటిపేజీ తరువాయి..)

దుమ్ముగూడెం మండలంలోని నందుల చలక, చర్ల మండలంలోని వీరాపురం సి కత్తి గూడెం ఎంపీ పల్లి జిపి పల్లి గ్రామాలకు సంబంధించిన ఇసుక ర్యాంపులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో ఆయన మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల నిర్వహణలో



ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలు ఆ గ్రామానికి చెందిన వారే ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని సక్రమంగా నిర్వహించి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ అశోక్ కుమార్ టీఎస్ఎండిసి పిఓ శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుబ్బల మంగి వాగులో అక్రమ కలప

- **పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు**

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 దుమ్ముగూడెం:** మండల పరిధి గుబ్బల మంగి వాగులో దాసి ఉంచిన అక్రమ కలపను దుమ్ముగూడెం అటవీ శాఖ అధికారులు మంగళవారం పట్టుకొని స్వాధీనపరచుకున్నారు. గుబ్బల మంగి వాగులో టేకు కలపను దాచి ఉంచారన్న విశ్వసనీయ సమాచారంతో గత నాలుగు రోజులకు దుమ్ముగూడెం అధికారులు నిఘా పెట్టి వెక్కుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం సంగం గ్రామ సమీపంలో గుబ్బల మంగి వాగులో సుమారు 9 టేకు దిమ్మలు తాళ్లతో కట్టి ఉండటాన్ని అటవీ



శాఖ అధికారులు కనుగొన్నారు. వాగులో అక్రమంగా దాచి ఉంచిన టేకు దిమ్మలను స్వాధీనపరచుకున్న అటవీశాఖ అధికారులు వాటిని భద్రాచలం కలప ఆడితి కేంద్రానికి తరలించినట్టు స్వాదినపరుచుకున్నాడు టేకు దిమ్మల విలువ సుమారు 70 వేల రూపాయల వరకు ఉంటుందని దుమ్ముగూడెం రేంజ్ అధికారిని కమల తెలిపారు. అక్రమ కలపను ఇళ్ల వద్ద దాస్తే అటవీ శాఖ అధికారులు సుమాయాసంగా గుర్తించి పట్టుకుంటారని భావించిన కలప స్మగ్లర్లు అటవీ శాఖ అధికారుల దృష్టి మళ్లించేందుకు ఇలా వాగులో అక్రమ కలపను దాచి ఉంటారని రేంజ్ అధికారిని తెలిపారు. ఈ అక్రమ కలపను పట్టుకున్న కార్యక్రమంలో దుమ్ముగూడెం రేంజ్ అధికారిని కమల తో పాటు వీఆర్వో శ్రీనివాసరావు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నందా, ఆదినారాయణ, విజయకుమారి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జోష్న ఎం వీరేందర్ బేస్ క్యాంపు వాచర్లు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేయండి : ఆర్ రంగారావు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** పిఆర్టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి అధ్యక్షతన సోమవారం సాయంత్రం మధిర టీవీఎం పాఠశాల ఆవరణలో మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ మేటర్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వీస్ మేటర్స్ ,లీవ్ రూల్స్, పాఠశాలలో నిర్వహించే వివిధ రికార్డులపై పిఆర్టియు సీనియర్ నాయకులు వెంకట నరసయ్య సర్వీస్ రిజిస్టర్ నిర్వహణపై రవికుమార్, పాఠశాలల ఉపయోగించే వివిధ యాప్స్ వినియోగం పై జమీర్ నూతన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు మాట్లాడుతూ నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులు వృత్తి





పట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తుల మన్ననలు పొందాలని పిలుపునిచ్చారు. నూతన ఉపాధ్యాయులకు పిఆర్టియు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి మాజీ రాష్ట్ర బాధ్యులు మోహన్ రెడ్డి జిల్లా బాధ్యులు కొమ్ము శ్రీనివాసరావు, సంగిరెడ్డి నాగరాజు పి ఆర్ టి యు మధిర ఎర్రుపాలెం బోనకల్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారా యణరెడ్డి, పోలే సుధాకర్, మదన్ మోహన్ రెడ్డి,బాలకృష్ణ, రామ్మోహన్, వెంకటేశ్వరరావు, నాయకులు బూసా .కోటేశ్వరరావు, కొలగాని ప్రసాదరావు,పిల్లి. నరసింహారావు, అప్పారావు, జ్యోతి, నాగేశ్వరరావు లింగయ్య, రామారావు,రమేష్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిరపంగి పుల్లమ్మ హఠాన్మరణం పార్టీకి తీరని లోటు...

- డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణ ఎస్సీ కాలనీ వాస్తవ్యులు, పట్టణ టీడీపీ శాఖ ఉపాధ్యక్షులు చిరవంగి ఆశీర్వాదం సతీమణి మధిర ప్రజా వైద్య శాల కాంపౌండర్ చిరపంగి శ్యామ్ కుమార్ మాతృమూర్తి చిరపంగి పుల్లమ్మ మంగళవారం ఉదయం తన స్వగృహంలో అనారోగ్యంతో మృతిచెందారు. మృతి చెందిన పుల్లమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి తెలుగు దేశం జెండా కప్పి పూల దండ వేసి నివాళులు అర్పించి ఆశీర్వాదం, శ్యామ్ కుమార్, కూతురు జ్యోతి లను ఓదార్చి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేసి 10,000 రూపాయలు మట్టి ఖర్చుల కింద ఆర్థిక సహాయం అందజేసిన టీటీడీపీ



నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు నాయకులు మేడేపల్లి రాణి మైనీడి జగన్ మోహనరావు పాశం రామనాథం చాట్ల సందీప్ యడవల్లి నాగభూషణం డేనియల్ పాల్ వంకాయల పాటి వెంకట నాగేశ్వరరావు వీరమాచినేని అశోక్ గూడెల్లి నాగేశ్వరరావు గట్టిగుండె జయరాజు చటారి ముసిలి గద్దల ప్రకాశా రావు సుందరరావు యేసోబు చేకూరి బాబురావు చాటారి ప్రసాద్ వాసిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండగ సందర్భంగా నిరుపేదల కుటుంబాలకు చీరల పంపిణీ



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి :** కారేపల్లి గ్రామపంచాయతీలోనిరుపేద కుటుంబాలకు మంగళవారం దీపావళిపండుగ సందర్భంగా 50 కుటుంబాలకు చీరలు పంపిణీ చేయను న్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకు లు గౌసుద్దీన్ దీపావళి పండగ సందర్భంగా నిరుపేద కుటుంబాలలో దీపావళి వెలుగుల్లో ఆనందా న్ని చూడాలని పేదలకు సాయం చేయదలచుకున్నాను అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సోమందల రాములు కలియుల్లా ఖాన్ ముఠా మేస్త్రి కొప్పుల వెంకటమ్మ మహిళలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ముసలి మడుగు గ్రామస్తులు

**20వేల రూపాయలు ఆర్థిక సహాయం**

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 దుమ్ముగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ ముసలి మడుగు గ్రామానికి చెందిన వాగే సత్యం అనే పేద గిరిజనుడుకి చెందిన ఇల్లు సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమై ఆ ప్రమాదంలో సర్వం కోల్పోయి సత్యం కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మిగిలిన విషయం పాఠకులకు తెలిసిందే. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిలువ నీడ లేకుండా కట్టుబట్టలతో మిగిలిన సత్యం కుటుంబాన్ని చూసిన ముసలి మడుగు గ్రామస్తులు చలించారు. చేయి చేయి కలిస్తే ఎంతటి కష్టాన్నైనా అధిగమించవచ్చని భావించారు ఊరంతా. బాధల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో మేము సైతం అంటూ గ్రామంలో ఎవరికి తోచిందివాళ్ళు ఎవరికి



వీలున్నది వాళ్లు సహాయంగా అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతోపాటు ఆ గ్రామంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగస్తులు కూడా పెద్ద మనసుతో బాధిత కుటుంబానికి తమవంతుగా అప్పనహస్తం అందించారు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామస్తులు అందరూ ఐక్యంగా కూడబెట్టిన 20,000 రూపాయల నగదు వంట పాత్రలు బియ్యం నిత్యావసర వస్తువులను అగ్ని ప్రమాద బాధిత వాగే సత్యం కుటుంబానికి మంగళవారం గ్రామస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు. కృష్ణమూర్తి పిసా కార్యదర్శి వాగే రాజేశ్వరి అంగన్వాడీ టీచర్ వాగే పార్వతి, సమ్మయ్య సత్యనారాయణ గజేందర్ విజయ్ నాగమణి అశోక్ శ్యాం కుమార్ సకినం శ్రీను ఎంఎంజి యువత పాల్గొన్నారు.

## కొమరం భీమ్ 123వ జయంతి సందర్భంగా ఘన నివాళి




**కారేపల్లి న్యూస్ ప్రతినిధి:** ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన ఆదివాసీ యోధుడు " జల్ ! జంగిల్ !! జమీన్ !!! " మావ నాటే – మావ రాజ్ " మా గూడెం లో మా రాజ్యం " నినాదంతో గెరిల్లా పోరాటం చేసి నేడు దేశం గర్వించ దగ్గ పోరాట యోధుడు గా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గా కీర్తించబడుతున్న ఆదివాసీల ఆశాజ్యోతి " కుమ్ర%శీ% " భీమ్ దాదా కు 123 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు..ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు పాల్గొనడం జరిగింది. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ సింగరేణి మండలంలో జిల్లా అధ్యక్షుడు పూనెం శివరాం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్ ఈసాల రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ మండల ఉపాధ్యక్షులు జబ్బా రామచంద్రయ్య, కోలా ప్రవీణ్, సుంచు వెంకటేశ్వర్లు, గలిగే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేలకాయలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు



**కెరటం న్యూస్ ప్రతినిధి:** రేలకాయలపల్లి ఏహెచ్ఎస్ పాఠశాల లో మన్యం వీరుడు కొమరం భీమ్ 123వ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏటిడిఓ వైరా జహీరుద్దీన్ పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు లాకావత రాములు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కొమరం భీమ్ గారి ఆశయాలను త్యాగాలను పోరాటాలను విద్యార్థులకు వివరి స్తూ అతని జీవిత చరిత్రను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హెచ్ ఎస్ పాఠశాల సిబ్బంది ఎన్ శ్రీనివాసరావు బి బిచ్చు, బి వెంకటేష్ , జీ సక్రాం, డి వెంకటేశ్వర్లు, బి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ రాంబాబు , సిహెచ్ వెంకటేశ్వర్లు , జి వీరన్న, డి తార తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబీకులకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ డిపోల్లోని ఉద్యోగుల స్పావుజ్(భార్య లేక భర్త ) గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను ప్రవేశ పెట్టగా, మంగళవారం మధిర డిపో నందు డిపో మేనేజర్ డి. శంకర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల వరకు కొనసాగుతుందని డిపో మేనేజర్ తెలిపారు. ఉద్యోగుల భార్య లేదా భర్త కూడా గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో పాల్గొని వారి ఆరోగ్య పరీక్షలన్నీ కూడా చేయించుకుని అందరూ సంపూర్ణ ఆరోగ్యాంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో %ఐఅ%-2 బి వి లు,జి వి రావు,సూపరింటెండెంట్ రాణి, ఏ డి సి ఎమ్ ఆర్ సి రావు,హెల్త్ వాలంటీర్లు ఇస్మాయిల్, సరస్వతి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల వారోత్సవ అవగాహన ర్యాలీ



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 దుమ్ముగూడెం:** నర్సాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరన్ ఆధ్వర్యంలో నర్సాపురంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతుల వారోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు అయోడిన్ లోపాల వల్ల వచ్చే నష్టాలు రుగ్మతల గురించి వివరించారు . ఉప్పు లో అయోడిన్ టెస్టింగ్ చేసి చూపించారు . ఈ సందర్భంగా అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ పై డాక్టర్ మధువరన్ సమీక్షించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% వైద్యాధికారి డా " సుభాష్, సూపర్వైజర్లు, ఎమ్ఎల్.హెచ్.పి లు, ఏఎన్ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు

# ఎం.ఎల్.సి ప్రొ. కోదండరాం పర్యటనను విజయవంతం చేయండి

- టీజేఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్ ఛార్జ్ గోపగాని శంకరరావు



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 దుమ్ముగూడెం:** తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ సాధకుడు, ఎం ఎల్ సి ప్రొఫెసర్ కోదండరాం అక్టోబర్ 24, 25 తేదీలలో భద్రాచలం ప్రాంతంలో జరిగే పర్యటనను జయప్రదం చేయాలని మంగళవారం దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో టీజేఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జ్ గోపగాని శంకరావు వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా భద్రాచలం లో శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకోనున్నారని , 24వ తేదీ సాయంత్రం భద్రాచలం పట్టణం విచ్చేసి టీజేఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారని, తెలంగాణ ఉద్యమకారులు, విద్యావంతులు, మేధావులు, ప్రొఫెసర్ కోదండరాం అభిమానులను కలవనున్నారని తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ జన సమితి పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. నాడు బిజెపి, సిపిఎం పార్టీలను మినహాయించి వివిధ రాజకీయ పార్టీలతో జే ఏ సీ ఏర్పాటు చేసి తెలంగాణ సాధన కొరకు అవిశ్రాంతంగా పోరాడిన కోదండరాం ఈనాడు తెలంగాణ రాష్ట్ర తెలంగాణ అభివృద్ధికి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. గ్రామ గ్రామాన తెలంగాణ జన సమితి పార్టీ జెండా దిమ్మలను నిర్మించి జెండాలు ఎగరవేస్తామని, పార్టీలో క్రియాశీలక, ప్రాథమిక సభ్యత్వాలను విరివిగా చేర్పించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు గిరిజనుల హక్కులను కాలరాస్తూచట్ట విరుద్ధంగా భూ యాజమాన్య హక్కు పత్రాలు పొందుతున్నారని అధికారులు గమనించి గిరిజనులకు అన్యాయం చేసే విధంగా ఎవరు ప్రయత్నించిన టీజేఎస్ పార్టీ సహించబోదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇచ్చిన పోడు భూముల పట్టాలు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొంత భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, గిరిజనులకు చెందాల్సిన పోడు భూములలో వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తగువిధంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి జె ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం అశోక్ కుమార్ని సన్మానించిన ఫారెస్ట్ డెవలప్మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం మండలంలో ప్రధాన రహదారి పై ఆంధ్ర ప్రాంతాలైన కన్నాయిగూడెం సీతంపేట చింతలగూడెం ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఈ సమస్యపై స్పందించిన దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం అశోక్ కుమార్ తన సొంత ఖర్చుతో తాత్కాలిక మరమ్మతులు చేయించి ఆ రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారుల, ప్రయాణికుల ఇబ్బందులను తీర్చారు. దుమ్ముగూడెం తాసిల్దార్ పెద్ద మనసుతో ఉంటుంది ఇప్పుడు మీరు స్పందించి చేపట్టిన ఈ కార్యక్రమం గురించి తెలుసుకున్న ఫారెస్ట్ డెవలప్మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయానికి పిలిపించి ఆయనకు సాలువ కప్పి సన్మానించారు. ఈ మంచి కార్యక్రమం చేపట్టిన ఆయనను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యాక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్,టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గా ప్రసాద్ ,దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం, వాజేడు మండలాల పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్,వాజేడు, డెనర్జన్ లు పాల్గొన్నారు.

# మమతల మూర్తి

# చల్లపల్లి రాధమ్మ

పారిజాతాల్లాంటి కొడుకులను కన్న మాతృమూర్తి ఆమె...తెలంగాణ సాయుధ పోరులో నిరంకుశ నిజాం రజాకార్లను ఎదురించి తెగించి పోరాడిన తన భర్త కటకటాల పాలైనా కుటుంబానికి వెన్నుదన్నులా నిలిచిన ధీశాలి ఆ మాతృమూర్తి...వ్యాపారంలో ఎన్ని సార్లు ఓటమి పలకరించి వెక్కిరించినా వెన్ను చూపని ధీరులను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు పరిచయం చేసి.. అనుభవాలు ఇచ్చిన ఓటమిని గెలుపు మెట్లుగా మార్చుకున్న ఆమె కుటుంబం నేటి తరానికి నిజమైన మార్గదర్శి.. ఇంతకీ ఆమె ఎవరనేగా మీ సందేహం.. ఖమ్మం గుమ్మం వేదికగా ఖమ్మం లోనే మరెవరూ గుర్తింపు పొందని సాంకేతిక విప్లవాన్ని సరికొత్తగా పరిచయం చేసిన కిసాన్ ఆటో మోబైల్స్, చల్లపల్లి గార్డెన్‌తో పాటు అనేక వ్యాపార రంగాల్లో విజయాలను ఒడిసి పట్టిన ఆయా సంస్థల అధినేతల మాతృమూర్తి చల్లపల్లి రాధమ్మ. తొమ్మిది పదుల వయసులో 13 అక్టోబర్ 2024న రాధమ్మ ఈ లోకం వీడిపోయారు. ఎన్నో అద్భుతమైన ఆవిష్కరణలకు అధ్యులుగా ఉన్న వీరి ఉమ్మడి కటుంబం సాధించిన ప్రగతి నేటి తరానికి నిజమైన ఆదర్శం. కిసాన్ ఆటోమోబైల్స్ వ్యవస్థాపకులు చల్లపల్లి శ్రీరామమూర్తి సతీమణి రాధమ్మ, వారి కుమారులు చల్లపల్లి కోటేశ్వరరావు, సత్యనారాయణ, సీతారామయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు గురించి కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

- మమతల మందారం.. చల్లపల్లి రాధమ్మ..
- కిసాన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేతల మాతృమూర్తి
- తెలంగాణ సాయుధ పోరులో భర్త కటకటాల పాలైనా కుటుంబానికి వెన్నుదన్నులా నిలిచిన ధీశాలి
- ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు దిక్సూచీగా అనేక ఆవిష్కరణలు
- వ్యాపార రంగాల్లో సాంకేతికను అద్దిన ఖమ్మంలో పేరున్న సంస్థలు వారివే..
- ఓటమి నేర్పిన పాఠాలతో గెలుపు మెట్లుగా ఎంచుకున్న సకుటుంబం







ఇదీ శ్రీరామమూర్తి, రాధమ్మ ప్రస్థానం....

గుడివాడ సమీపంలోని దెంటకూరు గ్రామానికి చెందిన వెంకట్రామయ్య, సరస్వతి దంపతుల కుమారుడు శ్రీరామమూర్తి, ఖమ్మం జిల్లా బోనకల్ సమీపంలోని ముష్టికుంట గ్రామానికి చెందిన కొంగర పాపయ్య, బసవమ్మ దంపతుల ఐదుగురు సంతానం(కొంగర నరసయ్య, కోటయ్య, రాధమ్మ, వెంకటేశ్వరరావు, లక్ష్మీ కాంతమ్మ)లో మూడో సంతానం రాధమ్మ. శ్రీరామమూర్తి, రాధమ్మ దంపతులకు మొత్తం 8మంది ముత్యాల్లాంటి సంతానం. కాగా అందులో ఐదుగురు (చల్లపల్లి కోటేశ్వరరావు(లేటు), సత్యనారాయణ, సీతా రామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్‌రావు, శ్రీనివాసరావు) కుమారులు, ఇద్దరు (కనకదుర్గ, రాధిక) కూతుళ్లున్నారు. వివిధ వ్యాపార సంస్థల అధినేతలుగా మాతృమూర్తి చల్లపల్లి రాధమ్మ కుమారులు విజయం సాధించారని చెప్పక తప్పదు. ఎంత ఎదిగినా అంతగా ఒదిగి ఉండే స్వభావం ఉన్న వారి కుమారులు నేటికీ తాము సాధించాల్సినవి చాలానే ఉన్నాయని చెపుతుండటం వారిలోని దార్శనికతకు నిదర్శనం. రైతు కుటుంబానికి చెందిన చల్లపల్లి శ్రీరామమూర్తి పెద్ద కుటుంబాన్ని సాకేందుకు గాను తొలుత వ్యవసాయాన్ని నమ్ముకుని 1966లోనే నలగొండ జిల్లాలో రష్యా టెక్నాలజీతో రూపుదిద్దుకున్న డీటీ 14 అనే ట్రాక్టర్‌ను భూమి దున్నడానికి, వ్యవసాయ పనుల నిమిత్తం వాడే వారు. అప్పట్లో ఉమ్మడి నలగొండ జిల్లాలో ఉన్న రెండే రెండు ట్రాక్టర్లలో శ్రీరామమూర్తి ట్రాక్టర్ ఒకటి కావడం విశేషం. అనేక ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లపై రైతులు, వ్యవసాయ కూలీలు ఈ ట్రాక్టర్‌ను చూసేందుకు తండోపతండాలుగా తరలివచ్చేవారు. కొంత కాలం వ్యవసాయం చేసి తరువాత 1972లో మిర్యాలగూడెంలోని సాగర్‌రోడ్, శకుంతల థియేటర్ సమీపంలో సత్యనారాయణ జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌ను నెలకొల్పారు. ఇలా వర్క్‌షాప్‌కు అంకురార్పణ చేసిన శ్రీరామమూర్తి ఒక వైపు కుమారులను చదివిస్తూనే తన సతీమణి రాధమ్మ సహకారంతో వ్యాపారంలో అడుగులు ముందుకు వేశాడు. ఇలా కొంతకాలం అయిన తరువాత కుమారులు చేతికంది రావడంతో వారిని సైతం ఆటోమోబైల్ రంగంలోకి నడిపించారు.

## 1978లో ఖమ్మంలో తొలి అడుగు...

నలగొండ జిల్లాలో 1966లోనే అత్యాధునిక ట్రాక్టర్‌ను పరిచయం చేసి ఆటోమోబైల్ రంగంలోకి అడుగుపెట్టిన కొన్నేండ్లకే ఖమ్మం నగరానికి చేరుకున్నారు. జిల్లాలో మరెక్కడా లేనంతగా తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని ఖమ్మం వేదికగా పరిచయం చేశారు. అద్భుత ఉత్పాదక శక్తులుగా ఎదిగి అపరచాణక్యులుగా తమ వ్యాపారంలో రాణించారు. ఈ క్రమంలోనే 1996లో కొంత మంది పోటీ వ్యాపారుల కన్ను ఈ కుటుంబంపై పడింది. రెండు సార్లు వ్యాపారంలో పోటీ దారులుగా ఉన్న వారు ఈ కుటుంబపై దాడి చేశారు. స్టూవర్ట్ పురం బందిపోట్లు వచ్చి ఇంటిని లూటీ చేసే ప్రయత్నం చేయగా ఉమ్మడి కుటుంబం అంతా కలిసి బందిపోట్లపై తిరగబడ్డారు. ఇలా అనేక రకాల ఇబ్బందులు ఎదురైనా వ్యాపారాన్ని కొత్త



పుంతలు తొక్కిస్తూ అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేశారు. కాలం విసిరిన సవాళ్లకు ఎదురెల్లి విజయాలను ఒడిసి పట్టి తమ వ్యాపార సామ్రాజ్యంలో వెలుగు పూలు పూయించారు. ఈ క్రమంలోనే ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లేని వందలాది మంది ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి చూపారు.

**అద్భుత ఆవిష్కరణలకు నాంది ఇక్కడే...**


ఆటోమోబైల్ రంగంలో ఉమ్మడి ఏపీలో ప్రత్యేకంగా పేరుగాంచడంతో ఆనాడు ఖమ్మంలో కిసాన్ ఆటోమోబైల్స్ సంస్థకు, ఆ తరువాత కాలంలో కిసాన్ కన్‌స్ట్రక్షన్స్, కిసాన్ ఎర్త్ మూవర్స్ సంస్థలకు అంకురార్పణ గావించారు. చల్లపల్లి సోదరులైన కోటేశ్వరరావు, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్‌రావు, శ్రీనివాసరావు ఆటోమోబైల్స్ రంగాన్ని ఖమ్మం వేదికగా కొత్త పుంతలు తొక్కించారు. 1983లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని గవర్నమెంటు వాహనాలను రిపేర్ చేసే ఆథరైజేషన్ సర్టిఫికెట్ దక్కించుకోవడంతో ఇక వీరి వ్యాపారం మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్లింది. ఫలితంగా వీరి సంస్థ అనూహ్యంగా ఎల్లల్లేకుండా విస్తరించింది. వారి సోదరుడు సత్యనారాయణ 1984లో ఢిల్లీ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేశారు. ఆ తరువాత సత్యనారాయణ ఖమ్మం వచ్చి ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్, ఇంగ్లీషును ఉచితంగా బోధించారు. 1988లో క్యూబిక్స్ కంప్యూటర్స్ సంస్థను ఆనాడు డా.హరీశ్ గారితో కలిసి శ్రీరామమూర్తి, రాధమ్మ కుమారులు కోటేశ్వ రరావు, సత్యనా రాయణ, తదితరులు జిల్లాలో మొట్టమొదటి కంప్యూటర్ సంస్థను ఏర్పాటు చేశారు. నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న చేకూరి కాశయ్య చేతుల మీదుగా క్యూబిక్స్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆరంభించడం గమనార్హం. ఇలా ఉమ్మడి కుటుంబంగా ఉంటూ అనేక రంగాలను కలుపుకుంటూ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌గా మార్చేశారు.

**కిసాన్ గ్రూప్స్‌లో సాంకేతిక విప్లవం...**

ఆటోమోబైల్స్ రంగంతో పాటు వివిధ రంగాల్లో అడుగులు వేసిన రాధమ్మ తనయులు ఖమ్మంలో తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని ఖమ్మం వేదికగా పరిచయం చేశారు. ఈ క్రమంలోనే కాంట్రాక్టర్లుగా మరో రంగంలోకి అడుగు పెట్టి రహదారుల నిర్మాణాలు నాణ్యతగా పూర్తిచేసి పేరు తెచ్చుకున్నారు. నూతన ఒరవడితో సరికొత్త ఫలితాలు రాబట్టారు. 1991లో ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ నెలకొల్పారు. ఈ నేపథ్యంలోనే 1998లో కిసాన్ రైస్ ప్రొడక్ట్స్ ప్రయివేటు లిమిటెడ్‌ను స్థాపించారు. ఈ రైస్ మిల్లులోనే బ్యాగ్ లిఫ్టింగ్ మిషన్‌ను స్వీడన్ దేశం నుండి, రైస్ మిల్లింగ్ మిషన్‌ను జపాన్ నుండి తెప్పించారు. ఇలా సరికొత్త సాంకేతిక మిషనరీలతో వరిపొట్టు వృధాగా పోకుండా వాటితోనే ప్రత్యేక యంత్రాల సాయంతో కో జనరేషన్ (సొంతంగా విద్యుత్ ఉత్పత్తిని) తయారు చేసుకున్నారు. ఇది యావత్ భారతదేశంలోనే రైస్ ఇండస్ట్రీలో ప్రవేశ పెట్టడం మొదటి సారి కావడం విశేషం. ఖమ్మంలో తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసిన వీరి సూచనల కోసం ఆ రోజుల్లోనే (నేడు ప్రఖ్యాతిగాంచిన లలిత (బ్రాండ్ రైస్) లలిత రైస్ ప్రొడక్ట్స్ అధినేతలు వచ్చి కిసాన్ రైస్ ప్రొడక్ట్స్ మిషనరీని పరిశీలించి వెళ్లారు.

**ఇంటి అల్లుళ్లూ అభివృద్ధిలో భాగస్వాములే...**

1972లో ఈ కుటుంబంలో పెద్దల్లుడు ఎడ్లపల్లి నాగేశ్వరరావు (వరంగల్ జిల్లా, మంగపేట, మండలం గాంధీనగరం) తొలుత స్వగ్రామంలో వ్యవసాయం చేపట్టారు. అనంతరం 1986లో ఆటోమోబైల్స్ ప్రారంభించే సమయంలో బావమరుదులతో కలిసి కిసాన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అభివృద్ధిలో తానూ భాగస్వామిగా విశేషంగా కృషి చేశారు.



ఇక హైదరాబాద్‌కు చెందిన రెండో అల్లుడు కాట్రగడ్డ రాంబాబు తొలుత తాను మెడికల్ రిప్రజంటేటివ్‌గా పనిచేసిన తరువాత తానే సొంతంగా ఏడాదికి రూ.150 నుండి రూ.200 కోట్ల టర్నోవర్ ఉన్న సంస్థకు అధిపతి అయ్యారు.

**అమ్మానాన్న ఆశీస్సులతో వ్యాపారాభివృద్ధి...**



వారి పెద్ద కుమారుడు కోటేశ్వరరావు, తదితర సోదరులు 1998 వరకూ వివిధ రంగాల్లో వ్యాపారాలను ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబంగా ఉంటూనే 2000లో కిసాన్ ఎర్త్‌మూవర్స్, కిసాన్ స్టోన్ క్రషర్, రోడ్ లేయింగ్ మిషనరీ, డ్రమ్ మిక్స్ ప్లాంట్‌ను స్థాపించారు. తమ వ్యాపారం విస్తరిస్తున్న దశలోనే శ్రీరామమూర్తి 2000 సంవత్సరం డిసెంబర్‌లో మృతిచెందారు.

సోదరులంతా ఐక్యంగా వ్యాపారాలను కొత్త పుంతలు తొక్కిస్తూ అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేశారు.

ఈ సందర్భంగానే కాలం విసిరిన సవాళ్లకు ఎదురెల్లి విజయాలను ఒడిసి పట్టి తమ వ్యాపార సామ్రాజ్యంలో వెలుగు పూలు పూయించారు. ఈ క్రమంలోనే

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లేని వందలాది మంది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి చూపారు.

**ఆవిష్కరణలకు నాంది ఇక్కడే...**

ఆటోమోబైల్ రంగంలో ఉమ్మడి ఏపీలో ప్రత్యేకంగా పేరుగాంచడంతో ఆనాడు ఖమ్మంలో కిసాన్ ఆటోమోబైల్స్ సంస్థకు, ఆ తరువాత కాలంలో కిసాన్ కన్‌స్ట్రక్షన్స్, కిసాన్ ఎర్త్ మూవర్స్ సంస్థలకు అంకురార్పణ గావించారు. చల్లపల్లి సోదరులైన కోటే శ్వరరావు, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్‌రావు, శ్రీనివాసరావు ఆటోమోబైల్స్ రంగాన్ని ఖమ్మం వేదికగా కొత్త పుంతలు తొక్కించారు. 1983లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని గవర్నమెంటు వాహనాలను రిపేర్ చేసే ఆథరైజేషన్ సర్టిఫికెట్ దక్కించుకోవడంతో ఇక వీరి వ్యాపారం మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్ల సాగింది. ఫలితంగా వీరి సంస్థ అనూహ్యంగా ఎల్లల్లేకుండా విస్తరించింది. వారి సోదరుడు సత్యనారాయణ 1984లో ఢిల్లీ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేశారు. ఆ తరువాత

ఖమ్మం వచ్చి ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్,





వీరి వ్యాపారం మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్ల సాగింది. ఫలితంగా వీరి సంస్థ అనూహ్యంగా ఎల్లల్లేకుండా విస్తరించింది. వారి సోదరుడు సత్యనారాయణ 1984లో ఢిల్లీ యూని వర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేశారు. ఆ తరువాత ఖమ్మం వచ్చి ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్, ఇంగ్లీషును ఉచితంగా బోధించారు. 1988లో క్యూబిక్స్ కంప్యూటర్స్ సంస్థను ఆనాడు డా.హరీశ్ గారితో కలిసి శ్రీరామమూర్తి, రాధమ్మ కుమారులు కోటేశ్వరరావు, సత్యనారాయణ, తదితరులు జిల్లాలో మొట్ట మొదటి కంప్యూటర్ సంస్థను ఏర్పాటు చేశారు. నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న చేకూరి కాశయ్య చేతుల మీదుగా క్యూబిక్స్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆరంభించడం గమనార్హం. ఇలా ఉమ్మడి కుటుంబంగా ఉంటూ అనేక రంగాలను కలుపు కుంటూ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌గా మార్చేశారు.

## కిసాన్ గ్రూప్స్‌లో సాంకేతిక విప్లవం...

ఆటోమోబైల్స్ రంగంతో పాటు వివిధ రంగాల్లో అడుగులు వేసిన రాధమ్మ తనయులు ఖమ్మంలో తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని ఖమ్మం వేదికగా పరిచయం చేశారు. ఈ క్రమంలోనే కాంట్రాక్టర్లుగా మరో రంగంలోకి అడుగు పెట్టి రహ దారుల నిర్మాణాలు నాణ్యతగా పూర్తిచేసి పేరు తెచ్చు కున్నారు. నూతన ఒరవడితో సరికొత్త ఫలితాలు రాబట్టారు. 1991లో ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ నెలకొల్పారు. ఈ నేపథ్యంలోనే 1998లో కిసాన్ రైస్ ప్రొడక్ట్స్ ప్రయివేటు లిమిటెడ్‌ను స్థాపించారు. ఈ రైస్ మిల్లులోనే బ్యాగ్ లిఫ్టింగ్ మిషన్‌ను స్వీడన్ దేశం నుండి, రైస్ మిల్లింగ్ మిషన్‌ను జపాన్ నుండి తెప్పించారు. ఇలా సరికొత్త సాంకేతిక మిషనరీలతో వరిపొట్టు వృథాగా పోకుండా వాటితోనే ప్రత్యేక యంత్రాల సాయంతో కో జనరేషన్ (సొంతంగా విద్యుత్ ఉత్పత్తిని) తయారు చేసుకున్నారు. ఇది యావత్ భారతదేశంలోనే రైస్ ఇండస్ట్రీలో ప్రవేశ పెట్టడం మొదటి సారి కావడం విశేషం. ఖమ్మంలో తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసిన వీరి సూచనల కోసం ఆ రోజుల్లోనే (నేడు ప్రఖ్యాతిగాంచిన లలిత బ్రాండ్ రైస్) లలిత రైస్ ప్రొడక్ట్స్ అధినేతలు వచ్చి కిసాన్ రైస్ ప్రొడక్ట్స్ మిషనరీని పరిశీలించి వెళ్లారు.

## ఇంటి అల్లుళ్లూ అభివృద్ధిలో భాగస్వాములే...

1972లో ఈ కుటుంబంలో పెద్దల్లుడు ఎడ్లపల్లి నాగేశ్వరరావు (వరంగల్ జిల్లా, మంగపేట, మండలం గాంధీనగరం) తొలుత స్వగ్రామంలో వ్యవసాయం చేపట్టారు. అనంతరం 1986లో ఆటోమోబైల్స్ ప్రారంభించే సమయంలో బావమరుదులతో కలిసి కిసాన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అభివృద్ధిలో తానూ భాగస్వామిగా విశేషంగా కృషి చేశారు. ఇక హైదరాబాద్‌కు చెందిన రెండో అల్లుడు కాట్రగడ్డ రాంబాబు తొలుత తాను మెడికల్ రిప్రజంటేటివ్‌గా పనిచేసిన తరువాత తానే సొంతంగా ఏడాదికి రూ.150 నుండి రూ.200 కోట్ల టర్నోవర్ ఉన్న సంస్థకు అధిపతి అయ్యారు.



## అమ్మానాన్న ఆశీస్సులతో వ్యాపారాభివృద్ధి...

వారి పెద్ద కుమారుడు కోటేశ్వరరావు, తదితర సోదరులు 1998 వరకూ వివిధ రంగాల్లో వ్యాపారాలను ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబంగా ఉంటూనే 2000లో కిసాన్ ఎర్త్‌మూవర్స్, కిసాన్ స్టోన్ క్రషర్, రోడ్ లేయింగ్ మిషనరీ, డ్రమ్ మిక్స్ ప్లాంట్‌ను స్థాపించారు. తమ వ్యాపారం విస్తరిస్తున్న దశలోనే శ్రీరామమూర్తి 2000 సంవత్సరం డిసెంబర్‌లో మృతిచెందారు. 2009లో ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఖమ్మంలోని సాయి ప్రభాత్ నగర్‌లో చల్లపల్లి గార్డెన్‌ను, తొలిసారిగా ఏసీ ఫంక్షన్ హాల్‌ను నిర్మాణం చేశారు. 2015లో ఫ్రాన్స్ టెక్నాలజీతో ఆస్ ఫాల్ట్, బ్యాచింగ్ మిక్స్ ప్లాంట్‌ను స్థాపించారు. రెడ్ మిక్స్ ప్లాంట్‌లో ది బెస్ట్ కాంక్రీట్ బాచింగ్ ప్లాంట్, ఇటాలియన్ సాంకేతిక పరిజ్ఞానంతో జిల్లాలో మొట్ట మొదటి సారిగా అత్యంత నాణ్యమైన మిక్సింగ్ ప్లాంట్‌ను రూపుదిద్దారు. అనంతరం భద్రాచలంలోని ఐటీసీ పేపర్ మిల్లుకు అస్ట్రియా, ఫిన్‌లాండ్ దేశాల సాంకేతికతో ఉడ్ హ్యాడ్లింగ్ మిషనరీని పరిచయం చేశారు. ప్రస్తుతం అన్ని పేపర్ మిల్లుల్లోనూ ఇదే తరహా సాంకే తికతను వాడటం గమనార్హం. 2018, 19 కరోనా సమ యంలో జర్మనీ, ఇటా లియన్ టెక్నాలజీతో లేజర్ ఫ్రీ కాస్ట్ ఇండస్ట్రీని ప్రారంభించారు. ఈ పరిశ్రమ ద్వారా తయారైన పిల్లర్లు (కాలమ్స్), బీములు, వాల్స్, శ్లాబులు ఆధునిక టెక్నాలజీతో ఖమ్మం జిల్లాలో ప్రారంభించారు. కాగా ప్రస్తుతం ఖమ్మంలో ఓ ఇంటర్‌నేషనల్ స్కూల్ నిర్మాణం ఇదే టెక్నాలజీతో నిర్మాణం జరుగడం గమనార్హం. చల్లపల్లి సోదరుల్లో సత్యనారాయణ ఆధునిక సాంకేతికపై అహర్నిశలు పరిశోధనలు, అభివృద్ధికోసం నిరంతరం తపన పడుతుంటారు. మిగతా కుమారుల్లో కోటేశ్వరరావు ఆటోమోబైల్స్, సీతారామయ్య ఎర్త్ మూవర్స్, నాగేశ్వరరావు కిసాన్ కన్‌స్ట్రక్షన్, హెవీ మిషనరీ, ఎస్‌ఎస్ ఎంటర్ ప్రైజెస్‌కు చెందిన సంస్థలను నిర్వహిస్తున్నారు. కోల్ ఫీడింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. మరో కుమారుడు దేవేందర్‌రావు బ్లాక్ గ్రానైట్, మైనింగ్ వ్యవస్థలను పర్యవేక్షిస్తున్నారు. చిన్న కుమారుడు శ్రీనివాస్ రోడ్ కాంట్రాక్ట్‌లు, ఓ ఇంటర్ నేషనల్ స్కూల్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. ఐటీసీ కాంట్రాక్టర్ గానూ, పర్యవేక్షిస్తున్నారు. అన్నదమ్ముల్లో పెద్దవారైన కోటేశ్వరరావు, సత్య నారాయణ తమ సోదరులను సాధించాల్సిన లక్ష్యం వైపు అడుగులు వేయిస్తున్నారు. తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్న మహా అన్నపూర్ణగా రాధమ్మ బండెడు కుటుంబాన్ని మోస్తూ 13 అక్టోబర్ 2024న 92 ఏండ్ల వయసులో వయోభారంతో ఈ లోకాన్ని వీడారు. పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాధమ్మ మృతికి సంతాపం తెలిపారు. చేపట్టిన ప్రతీ పనినీ, లాభాల బాట పట్టించి నూతన మార్గాల దార్శనికులుగా ఆమె తనయులు వారి పేరును సార్థకం చేస్తున్నారు. పవిత్రమైన ఆశయంతో ఒక యజ్ఞంలా సాగుతున్న వీరి వ్యాపార సామ్రాజ్యం రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం.

